క్లుప్తంగా

ఆర్థికసాయం



పాలకుర్తి : తాటి చెట్టుపై నుంచి పడి గాయపడిన బాలగాని కుమార్‌ను కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో రూ. 10 వేలు ఆర్థికసాయం అందించారు. శనివారం మండలంలోని విస్నూరులో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు స్థానిక నాయకుల సమాచారం తెలుసుకున్న ఆయన ప్రజాప్రతినిధులు నాతి గణేష్, బాల్నె రాంచంద్రుడుల సహకారంతో అందజేశారు. పరామర్శించిన వారిలో గ్రామగౌడ సంఘ నాయకుడు సత్తయ్య, యాకయ్య, నాగయ్య, సోమనారాయణ, వెంకన్న, దామోదర్, యాకయ్య, రాములు ఉన్నారు.

చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన జోగు మల్లమ్మ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని పేదలకు త మవంతుగా సహాయం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు రాజిరెడ్డి, ఎంతోష్, రాజు, దిలీప్‌కుమార్, సురేష్‌రెడ్డి, నరేష్, క్రిష్ణ,గిరిప్రసాద్, సతీష్ పాల్గొన్నారు.

పరామర్శ

దేవరుప్పుల : మండలంలోని కడవెండికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ కాశబోయిన నగేష్ తండ్రి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. యాదయ్య మృతదేహానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి (పీఎస్ఆర్) పూలమాల వేసి నివాళులర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కార్యకమంలో మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ సోమయ్య, ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల అధికార ప్రతినిధి హనుమంతు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, అర్జున్ తదితరులు ఉన్నారు.

శ్రీపతిపల్లిలో బోరు ఏర్పాటు

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలోని శ్రీరామపల్లి కాలనీలో శనివారం గ్రామవాసి, జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ పొగాకుల విష్ణువర్ధన్ గౌడ్ సొంత ఖర్చులతో తాగునీటి బోరు వేయించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులు 10 రోజుల నుంచి నీటికోసం ఇబ్బంది పడుతుండగా, శుక్రవారం తాగునీటి సమస్య తీర్చాలంటూ తన దృష్టికి తెచ్చారన్నారు. 24 గంటల్లో సమస్య పరిష్కరిస్తానని ఇచ్చిన హామీలో బాగంగా బోరు వేయించినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతి



నగేశ్ (ఫైల్)

బచ్చన్నపేట : మండలంలోని రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ మలి ఉద్యమకారుడు సుంకెర నగేష్ (50) శనివారం అనారోగ్యంతో మృతి చెందా డు. నగేష్ తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడని, ఆయన పార్టీకి చేసిన సేవలను మరువబోమని పలు వురు నాయకులు కొనియాడారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

రేపు శ్రీపతిపల్లిలో వైద్యశిబిరం

చిల్పూరు : మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో ఈనెల 14న బీఆర్ఎస్ నాయకుడు రంగు హరీశ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలకు ఆరోగ్యాన్ని అందించేందుకు హైదరాబాదు మల్లారెడ్డి నారాయణరెడ్డి మల్టిస్పెషాలిటీ ఆస్పత్రికి చెందిన డాక్టర్లచే వైద్య పరీక్షలు చేయించనున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జనగామ రూరల్ : మండలంలోని పెంబర్తి గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురి వ్యక్తులను పోలీసుల శనివారం అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. వారి నుంచి 5 సెల్‌ఫోన్లు, రూ.6,520 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెన్న కేశవులు తెలిపారు.

బీసీలకు రిజర్వేషన్లు హర్షణీయం

చిల్పూరు : కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు హర్షణీయమని కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కండ్లకోలు బాలరాజు అన్నారు. లింగంపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రతిపక్షాలను తట్టిలేపిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కృషి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో మొదలైందని అన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

- పట్టించుకోని అధికారులు
- ఎత్తులో బిగించాలని కోరుతున్న తండావాసులు



తక్కువ ఎత్తులో విద్యుత్ స్తంభానికి ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్

నర్మెట : నిత్యం ఏదో ఒకచోట విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సూర్యబండాతండా పరిధిలోని శంకర్‌బాయితండాలో గృహవిద్యుత్ అవసరాల కోసం 25 కేవీఏ టు ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. సుమారు 40 కుటుంబాలు నివసిస్తున్న తండాలో విద్యుత్ స్తంభానికి బిగించిన ట్రాన్స్‌ఫార్మర్ అతి తక్కువ ఎత్తులో ఉండటంతో ఎత్తు పెంచాలని తండావాసులు పలుమార్లు అధికారులను కోరినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనావాసాలకు మధ్యలో ఉండటంతో పిల్లలు, పెద్దలు, పశువులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను కొంత ఎత్తులో బిగించాలని వారు కోరుతున్నారు.

ప్రమాదాలను నివారించాలి



ట్రాన్స్‌ఫార్మర్ చేతికి అందే విధంగా కిందికి ఉంది.అసలే వర్షాకాలం ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నాం. పిల్లలు, పశువులు, జీవాలు తిరుగుతుంటాయి. కాస్త ఎత్తులో బిగించి ప్రమాదాలను నివారించాలి.

– కేలోత్ రమేశ్, తండా వాసి

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బొందపెట్టాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు



మాట్లాడుతున్న గ్రంథాలయ చైర్మన్ రాంబాబు

రఘునాథపల్లి: పదేళ్ల పాలనలో సంక్షేమం పట్టని బీఆర్ఎస్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని కంచనపల్లిలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గంలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతుంటే మాజీ ఎమ్మెల్యే రాజయ్య కళ్లున్న కబోదిలా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలో పంటలకు గోదావరి జలాలు అందించడంలో రాజయ్య విఫలమయ్యాడన్నారు. ఎమ్మెల్యే కడియం 148 కోట్లతో పనులు చేపడితే జీర్ణించుకోలేక దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మార్కెట్ డైరెక్టర్ పరిష సిద్దేష్, రవి, మల్లేష్, శ్రవణ్, ఈశ్వరయ్య, పురుషోత్తం, రాజేందర్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలు చేసింది కమ్యూనిస్టులే

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాజు



రఘునాథపల్లి : మాట్లాడుతున్న రాపర్తి రాజు



లింగాలఘణపురం : శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా కమిటీ సభ్యుడు విజేందర్

రఘునాథపల్లి : సమాజంలో దోపిడీ, అణచివేత, సామాజిక వివక్షత పోవాలని, ఆర్థిక అంతరాలు లేని సమసమాజం కోసం త్యాగాలు చేసేంది కమ్యూనిస్టులు మాత్రమే అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. శనివారం మండలంలోని కుర్చపల్లిలో సీపీఎం రెండు రోజుల మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో స్థానిక సమస్యలు పరిష్కరించడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల అభివృద్ధికి తోడ్పడతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య చందు నాయక్, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, ఇర్రి అహల్య, రాపర్తి సోమన్న, ఎండి షబానీ, గుండెబోయిన రాజు, పుల్లయ్య, మల్లేష్, వెంకటేశ్వర్లు, లవకుమార్, యాదగిరి, నరేష్, రాజు, వెంకటయ్య, ఉప్పలయ్య, అయోధ్య పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే పరిష్కారం సాధ్యం

లింగాలఘణపురం : పేదరికం లేని సమాజ నిర్మాణం కమ్యూనిస్టులతోనే సాధ్యమౌతుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ అన్నా రు. శనివారం మండల కేంద్రంలో సీపీఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరానికి జిల్లా కమిటీ సభ్యుడు విజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వ్యక్తుల ప్రయోజనాలకంటే సమాజ ప్రయోజనాలే లక్ష్యంగా సీపీఎం పని చేస్తుందని అన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థ దోపిడీని నిరంతరం కొనసాగిస్తూ సమాజంలోని సమస్యలకు ఆర్థిక, సామాజిక అంతరాలకు ప్రధాన కారణమని, వీటన్నింటికి పరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యమౌతుందని అన్నారు. శిక్షణ శిబిరాల్లో జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు సాంబరాజు యాదగిరి, మండల కమిటీ సభ్యులు శంకరయ్య, దేవదానం, ఉప్పలయ్య, సమ్మయ్య, సుల్తానా, యాదగిరి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ మంజూరు

చిల్పూరు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025–26 విద్యాసంవత్సరం నుంచి నూతనంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టీఓఎస్ఎస్) అధ్యయన కేంద్రం (స్టడీ సెంటర్) మంజూరైనట్లు స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్, పాఠశాల హెచ్ఎం తాళ్లపల్లి శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల ఆవరణలో శనివారం ఆయన మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్ (ఆర్ట్స్ సబ్జెక్ట్) అడ్మిషన్లు తీసుకోనున్నట్లు తెలిపారు. టీఓఎస్ఎస్ అడ్మిషన్ షెడ్యూల్ ప్రకారం 10వ తరగతి మధ్యలోనే ఆపేసిన, 14 ఏళ్ల నిండి ఉండి ఆసక్తి గల డ్రాపౌట్ విద్యార్థులు, యువత, మహిళలు తగిన ఆధారాలతో పాఠశాలలో సంప్రదించాలని కోరారు. వివరాలకు 9849588013, 9492907386 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

దొరికిన ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు

బచ్చన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైరు ఎత్తుకెళ్లిన దొంగలు దొరికినట్లు ఎస్సై ఎస్‌కే అబ్దుల్ హమీద్ తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ మండలంలో వరుస ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలతో బెంబేలెత్తించిన దుండగుల ముఠాను సిద్దిపేటలో అక్కడి పోలీసులు పట్టుకున్నారని చెప్పారు. వారిని విచారించగా బచ్చన్నపేటలో కూడా చేసినట్లు ఒప్పుకున్నారని దొంగిలించబడిన కాపర్ వైరును తిరిగి అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే పోలీసులకు చిక్కక మానరని, వారికి శిక్షలు తప్పవని హెచ్చరించారు.

నార్లు ముదిరితే కొనలు తుంచేయండి

చిల్పూరు : వర్షాలు లేక వరినారు ముదిరితే రైతులు అధైర్య పడొద్దని నా ఆలోచన కర్షక నేస్తం కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలో శనివారం పలు గ్రామాల్లో వరినార్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేక నార్లు ముదిరితే ఎంత చిన్నగా ఉన్న, ఎంత ముదిరినా 40–45 శాతం కొనలు తుంచాలన్నారు. వీలైతే ఎకరాకు 50 కిలోల ఎస్ఎస్‌పీ, 30 కేజీల యూరియా, 25 కేజీల పొటాష్ కలిపి వేయాలన్నారు. ఇవి వీలు కాకపోతే 28:28 50 కిలోలు వేయవచ్చని తెలిపారు. ఎట్టి పరిస్థితిల్లోనూ 20.20.13 వేయవద్దని కోరారు.

గులాబీ జెండా ఎగురవేయాలి



మాట్లాడుతున్న మండల ఇన్‌చార్జ్ పెద్ది రాజిరెడ్డి

బచ్చన్నపేట : స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని అందుకు గాను బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పూర్తి స్థాయి సహకారం అందించాలని మండల ఇన్‌చార్జ్‌లు గద్దల నర్సింగారావు, పెద్ది రాజిరెడ్డిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో ముఖ్యకార్యకర్తలు, నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో నిర్వహించబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో పోటీ అభ్యర్థులు ఉండాలని వారి గెలుపు కోసం పాటు పడాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పథకాలను, ప్రస్తుత ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, నాయకులు కొమ్ము రాజు, ఇర్రి రమణారెడ్డి, చెంద్రారెడ్డి, గంధమల్ల నరేందర్, మల్లారెడ్డి, సిద్దిరాంరెడ్డి, షబ్బీర్, అజీమ్, వెంకట్‌రెడ్డి, కైసర్, గోవర్ధన్ రెడ్డి, సందీప్, కర్ణాకర్, మహేందర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం

- బీసీ సెల్ మండల అధ్యక్షుడు అనిల్‌గౌడ్



సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక న్యాయం జరుగుతుందని పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మండపురం అనిల్‌గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ స్థానిక కాంగ్రెస్ కార్యాలయం వద్ద బీసీ నాయకులు శనివారం సంబురాలు చేసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు అంబటి కిషన్‌రాజ్, సతీష్, పల్లె రవీందర్, రమేష్, ఎల్లయ్య, కోటేశ్వర్, కట్టయ్య, మనోహర్, రాజయ్య, శివ, ప్రశాంత్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల నీటిని విడుదల చేయాలి



మాట్లాడుతున్న మునిగెల రమేశ్

స్టేషన్‌ఘన్‌పూర్ : ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి దేవాదుల నీటిని కాల్వలకు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్ కోరారు. డివిజన్ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం పార్టీ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రమేశ్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో వర్షాలు సరిగ్గా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సాగునీటి కోసం రైతులు పడుతున్న అవస్థలపై స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి దేవాదుల రిజర్వాయర్ నుంచి కాల్వలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తొడెంగల ఐలయ్య, చిలుముల భాస్కర్, వంగపండ్ల సోమయ్య, పిట్టల శ్రీనివాస్, తొడెంగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో మట్టి పోయించిన యువకుడు

సాక్షి ఎఫెక్ట్..



రోడ్డుపై మట్టి పోయిస్తున్న హన్మంతు

నర్మెట : 'చినుకు పడితే చిత్తడే' శీర్షికన మండంలోని సంగడితండా రోడ్డు కథనం గత ఆదివారం సాక్షిలో ప్రచురితమైన విషయం విదితమే... కాగా ఇసుకబాయి తండాకు చెందిన యువకుడు బానోత్ హన్మంతు తన సొంత ఖర్చులతో శనివారం కిలోమీటర్ మేర సుమారు 40 ట్రాక్టర్ల మట్టి (మొరం) పోయించాడు. ఈ సందర్భంగా తండావాసులు అజ్మీరా రఘు, బానోత్ సంతోష్, బానోత్ బాలు, చంద్ర, చిన్నా, నూనావత్ నరేష, బిచ్చా, యాంసి, రాములు, హరిలాల్, లక్ష్మణ్, రాజ్‌కుమార్ హర్షం వ్యక్త చేశారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

- జనగామ ఎస్ఈ వేణుమాధవ్



సబ్‌స్టేషన్‌లో బ్రేకర్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఈ వేణుమాధవ్

రఘునాథపల్లి : రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే టీజీ ఎన్పీడీసీఎల్ లక్ష్యమని జనగామ ట్రాన్స్‌కో ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. శనివారం మండలంలోని నిడిగొండ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 11 కేవీ బ్రేకర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ ఫీడర్లపై అంతరాయాన్ని అధిగమించేందుకు బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీమన్నారాయణపురం ఫీడర్ నుంచి ఇప్పటికే ఉన్న పడమటిగూడెం ఫీడర్‌ను విభజించామన్నారు. ఇకపై విద్యుత్ అంతరాయం ఉండదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, ఏడీఈ అనిల్‌కుమార్, ఏఈ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు

లింగాలఘణపురం: మండలంలోని కళ్లెం సబ్‌స్టేషన్‌లో 3.15 ఎంవీఏ నుంచి 5 ఎంవీఏకు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంచినట్లు డీఈ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. శనివారం సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ చార్జింగ్ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీంతో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరాఫరా జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏడీ అనిల్, ఏఈ శంకరయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వైభవం చాటుదాం

- కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ధర్మారెడ్డి



దేవరుప్పుల : గొల్లపల్లిలో మాట్లాడుతున్న ధర్మారెడ్డి

దేవరుప్పుల : ప్రజాపాలనలో ఇంటింటా సంక్షేమ పథకాలు అందిస్తున్న తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైభవాన్ని చాటుదామని పార్టీ జిల్లా కార్యదర్శి, విజయ డెయిరీ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గొల్లపల్లిలో కాంగ్రెస్ సమావేశానికి గ్రామ అధ్యక్షుడు తీగల వెంకన్న అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. రాజకీయాలకతీతంగా ఇంటింటా ఉచితవిద్యుత్, సన్నబియ్యం, రేషన్ కార్డుల జారీ, రాయితీ గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, రైతు రుణాల మాఫీ, పెట్టుబడి, నిరుపేదలకు ఇందిర మ్మ ఇల్లు అందిస్తున్న తీరుపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ లీనారెడ్డి, మాజీ ఎంపీటీసీ జాకీర్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, మండలనాయకులు అబ్బయ్య, బోనగిరి యాకస్వామి, బూరుగు ప్రవీణ్, యూత్ మండల అధ్యక్షుడు వెంకన్న పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బచ్చన్నపేట : సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామానికి చెందిన దూదేకుల షహీన్‌కు మంజూరైన రూ. 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అందించారని తెలిపారు. నిరుపేదల సంక్షేమార్థం సీఎం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పిన్నింటి బాపురెడ్డి, ఎల్లయ్య, కళ్లెం రమేష్ పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ పాలన

కొడకండ్ల : నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. శనివారం రామవరం గ్రామంలో నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తరహాలోనే నాయకులు, కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో వెంగళ్‌రావు, సాయికృష్ణ, మధుసూదన్, నాగరాజు, మోహన్, సురేందర్‌రెడ్డి, క్రాంతికుమార్, సోమశేఖర్, యాకేష్, సుధాకర్, మహేందర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

స్మృతి వనాన్ని అభివృద్ధి చేయాలి



సోమనాథుడి స్మృతి వనాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో ఉన్న ఆదికవి పాల్కురికి సోమనాథుడి స్మృతి వనం నిర్లక్ష్యంతో అధ్వానంగా మారిందని, దానిని అభివృద్ధి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బీజేపీ నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్‌తో కలిసి రవికుమార్ సోమనాథుడి స్మృతి వనాన్ని సందర్శించి పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 80 లక్షలతో నిర్మించిన స్మృతి వనాన్ని వినియగంలోకి తేవాలనారు. ఈ స్మృతి వనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి సోమనాథుడి స్మృతి వనం వద్ద సెక్యురిటీ గార్డును నియమించి వినియోగంలోకి తేవాలన్నిరు. వారివెంట బీజేపీ మండల కార్యదర్శి వేల్పుల దేవరాజు, సంతోష్, మచ్చ సునీల్, కేరళ కర్ణాకర్, శ్రీనివాస్ ఉన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

బచ్చన్నపేట : స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆ సొసైటీ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సొసైటీలో కాంప్లెక్స్ ఎరువులు, యూరియా అందుబాటులో ఉన్నాయని అన్నారు. అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లను అందించి ఎరువులను తీసుకెళ్లాలని సూచించారు. అలాగే రైతులకు నూతన పంట రుణాలను కూడా అందిస్తామని, అవసరం ఉన్న రైతులు కార్యాలయంలో అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సీఈఓ కాశ బాలస్వామి, మాసపేట నరేందర్‌రెడ్డి, దయ్యాల నరేష్, పలువురు పాల్గొన్నారు.

మంత్రి సురేఖకు ఫలప్రసాదాల అందజేత



మంత్రి సురేఖకు ఫలప్రసాదాలు అందించిన ప్రసాద్‌శర్మ దంపతులు

దేవరుప్పుల : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మండల కేంద్రానికి చెందిన శ్రీ చండీ పరమేశ్వరీ పీఠం వ్యవస్థాపకులు, వాసవీమాత ఆలయ పూజారి డాక్టర్ అవసరాల ప్రసాద్‌శర్మ దంపతులు శనివారం హైదరాబాద్‌లో కలిసి వారాహి ఉత్సవాల గురుపౌర్ణమి యాగ పూర్ణాహుతితో పూర్తయిన యాగ ఫలం, ప్రసాదం, జ్ఞాపికను అందించి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక చింతనతో సమాజ శాంతి కోసం పాటుపడే వేదబ్రాహ్మణుల కృషిని మంత్రి అభినందించినట్లు ప్రసాద్ శర్మ తెలిపారు.